


శుక్రవారం 4 జూలై 2025 పేజీలు : 10



# బాలల హక్కులు పరిరక్షించేందుకు నిబద్ధతతో కృషి చేయాలి

బాలల హక్కులు పరిరక్షించేందుకు లైన్ డిపార్ట్మెంట్ అధికారులు నిబద్ధతతో కృషి చేయాలని రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్మన్ కొత్తకోట సీతా దయాకర్ రెడ్డి సూచించారు. గురువారం రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు కంచర్ల వందన గౌడ్, మరిపల్లి చందన, బి. అపర్ణ, గోగుల సరిత, ప్రేమలత అగర్వాల్, బి. వచన్ కుమార్ సభ్యులతో కలిసి వనపర్తి జిల్లాలో పర్యటించి బాలల హక్కుల పరిరక్షణ విధివిధానాలను పరిశీలించారు. శ్రీరంగాపూర్ గ్రామంలో అంగన్వాడి కేంద్రాన్ని, వనపర్తి పట్టణంలో బాల సంరక్షణ కేంద్రాన్ని, బాలికల ఉన్నత పాఠశాలను కమిషన్ సభ్యులు తనిఖీ చేశారు.

# టీబీ క్యాంపెయిన్ సమర్థవంతంగా పూర్తి చేసేందుకు కృషి

## టీబీ ముక్త్ అభియాన్ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



టీబీ ముక్త్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా జిల్లాలో రెండో దశ వంద రోజుల టీబీ క్యాంపెయిన్ సమర్థవంతంగా పూర్తి చేస్తామని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు. గురువారం టీబీ ముక్త్ అభియాన్ కార్యక్రమంపై కేంద్ర ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ అదనపు కార్యదర్శి ఆరాధన పట్నాయక్ అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. దేశంలో టీబీని సమూలంగా నిర్మూలించడమే ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం

# రాష్ట్ర భవిష్యత్తు యువతలో దాగుంది



నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని తీగల వెంకటస్వామి కన్వెన్షన్లో ఎమ్మెల్యే కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి అధ్యక్షతన గురువారం జిల్లా యువజన కాంగ్రెస్ విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కూచుకుళ్ళ దామోదర్ రెడ్డి, రాష్ట్రయువజన కాంగ్రెస్ అధ్యక్షుడు జక్కిడి శివ చరణ్ రెడ్డి,యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ.వినోద్ నియోజకవర్గ,మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పాల్గొన్నారు


# నారాయణపేట గురుకుల పాఠశాలలో జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి జూలై03:నారాయణపేట జిల్లా కేంద్రంలోని ఎర్రగుట్ట వద్ద గల సాంఘిక సంక్షేమ శాఖ గురుకుల బాలికల పాఠశాల,కళాశాల ను గురువారం రాత్రి జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాల, కళాశాలలో ఎంతమంది విద్యార్థినిలు ఉన్నారు ?.. వారికి సరిపడా బెడ్స్( మంచాలు), మరుగుదొడ్లు, స్నానపు గదులు ఉన్నాయా? లేదా ? అని ప్రిన్సిపల్ ను అడిగారు. విద్యార్థినిలు నిద్రించే గదుల్లోకి వెళ్ళి బెడ్స్ ను పరిశీలించారు. పాఠశాలలో ఇతర మౌలిక వసతి, సదుపాయాల గురించి అడిగి తెలుసుకున్నారు.విద్యార్థినులతో



మాట్లాడి మెను ప్రకారం అల్పాహారం, భోజనం అందిస్తున్నారా లేదా అని తెలుసుకున్నారు.

## వ్యవసాయ మార్కెట్ కమిటీకి 4.95 కోట్లు మంజూరు



-తీరనున్న రైతులు,వ్యాపారస్తుల కష్టాలు

-ఎమ్మెల్యే డాక్టర్.రాజేష్ రెడ్డి

ఎన్నో ఏండ్లుగా వ్యవసాయ మార్కెట్లో రైతులు, వ్యాపారులు డ్రైనేజీ సమస్యతో బాధపడుతున్న విషయాన్ని తన దృష్టికి వచ్చిందని సమస్యను తీర్చేందుకు గాను ప్రతిపాదనలు తయారు చేయించి సంభందిత మంత్రికి సమస్యను వివరించి 4.95 కోట్ల రూపాయలను మంజూరు చేయించడం జరిగిందని ఎమ్మెల్యే డాక్టర్.రాజేష్ రెడ్డి అన్నారు.గురువారం అందుకు సంభంధించిన ఉత్తర్వులు వెలువడడం జరిగింది.నిధులు మాజూరు చేసిన మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు కు కృతజ్ఞతలు తెలిపుతున్నట్లు ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి తెలిపారు.

## అంబేద్కర్ విశ్వవిద్యాలయంలో డిగ్రీ అడ్మిషన్లు ప్రారంభం

**నాగర్ కర్నూల్:03 జులై ప్రజా జ్యోతి** బి.ఆర్.అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం పరిధిలో 2025 సంవత్సరానికి డిగ్రీ అడ్మిషన్లు ప్రారంభమయ్యాయని నాగర్కర్నూల్ ప్రభుత్వ సైన్స్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ మదన్ మోహన్, అధ్యయన కేంద్ర సమన్వయకర్త ఎం.అంజయ్య లు ఒక ప్రకటనలో తెలిపారు.గురువారం స్థానిక ప్రభుత్వ సైన్స్ డిగ్రీ కళాశాలలో విద్యార్థులు, అధ్యాపకుల సమక్షంలో అడ్మిషన్ల కరపత్రాలను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇంటర్,ఐటీఐ లేదా ఇతర డిప్లమా కోర్సులు పూర్తి చేసిన విద్యార్థులు ఓపెన్ యూనివర్సిటీ ద్వారా డిగ్రీ కోర్సులకు దరఖాస్తు చేసుకోవచ్చని వెల్లడించారు.ఓపెన్ యూనివర్సిటీ డిగ్రీ,రెగ్యులర్ డిగ్రీకి సమానమేనని,విద్యార్థులు ఎలాంటి అపోహలు పెట్టుకోకుండా ఆగస్టు 13 లోపు ఓపెన్ డిగ్రీ కోర్సులో ప్రవేశం పొందాలని,అదే విధంగా 2వ 3వ సంవత్సర విద్యార్థులు అడ్మిషన్ ఫీజు చెల్లించాలన్నారు.అడ్మిషన్ కోసం విద్యార్థులు 10వ తరగతి మెమో,ఇంటర్ మెమో లేదా ఇతర అర్హతల సర్టిఫికెట్లు,ఆధార్ కార్డు,కుల ధృవీకరణ పత్రం,పాస్‌పోర్ట్ ఫోటోలను అప్‌లోడ్ చేసి ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని విద్యార్థులకు సందేహాలు ఉంటే 7382929779 నంబర్ లేదా ప్రభుత్వ సైన్స్ డిగ్రీ కళాశాలలో సంప్రదించాలని తెలిపారు.

## ప్రభుత్వ వైద్యం పట్ల ప్రజలలో నమ్మకం కలిగించాలి

**జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్**

**జగిత్యాల/రాయికల్ :** ప్రభుత్వ వైద్యం పట్ల ప్రజల్లో నమ్మకం కలిగించాలని, రాయికల్ ప్రాంతాల్లో ప్రజలకు అందించే వైద్య సేవలు మరింత మెరుగుపడాలని జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ ఆన్నారు. రాయికల్ మండల కేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.. గురువారం రాయికల్ మండల కేంద్రంలో సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేసి ఓపీ సేవలు, ఐపీ సేవలు రికార్డ్స్ ల్యాబ్ రికార్డ్స్, ఐపీ రికార్డ్స్ మెడికల్ ఫార్మసీ జిల్లా కలెక్టర్ పరిశీలించారు.ఆసుపత్రిలో వైద్య సేవలను గురించి నేరుగా పేషంట్ల ని వివరాలు అడిగి తెలుసుకున్నారు.వైద్య సేవలు మెరుగు పరచాలని డాక్టర్లు సమయ పాలన పాటించాలని అధికారులను సూచించారు. రోజుకు ఎన్ని ఓ.పి.లను చూస్తున్నారని అడిగి తెలుసుకున్నారు.రోగులకు డైట్ ఫుడ్ అందించాలి పాలు,ఇడ్లీ, బ్రెడ్, ఫ్రూట్స్ పోషక ఆహార పదార్థాలతో కూడిన ఆహారం అందించాలని ఆదేశించారు.

## ఈ నెల 9 తలపెట్టిన అఖిల భారత సమ్మెను విజయవంతం చేయాలి

**హైదరాబాద్ :** కేంద్ర ప్రభుత్వ రైతు , కార్మిక , ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ జులై 9న తలపెట్టిన అఖిల భారత సమ్మెను విజయవంతం చేయాలని సంయుక్త కిసాన్ మోర్చా నాయకులు డిమాండ్ చేశారు. హైదరాబాద్ బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో... మాజీ వ్యవసాయ శాఖ మంత్రి వడ్డే శోభనాద్రీశ్వరరావు మాట్లాడుతూ... కేంద్రంలో అధికారంలో వచ్చిన మోడీ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిందన్నారు. అధికారంలోకి వచ్చాక కనీస మద్దతు ధరకు చట్టబద్ధత కల్పిస్తామని హామీ ఇచ్చి , అధికారంలోకి వచ్చాక విస్మరించారని అన్నారు. నూతనంగా తీసుకొచ్చిన వ్యవసాయ పాలసీ లో కనీస మద్దతు ధర ఊసే ఎత్తలేదని మండిపడ్డారు. అభివృద్ధి పేరిట వ్యవసాయ భూములను కార్పొరేట్ శక్తులకు కట్టబెడుతున్నారని విమర్శించారు. ప్రధానమంత్రి ఫజల్ భీమా యోజన పథకం రైతుల కంటే , కంపెనీలకే లబ్ది జరుగుతుందని ఆరోపించారు. అమెరికా దేశంతో స్వేచ్ఛ వాణిజ్య ఒప్పందం వల్ల... రైతులకు విఘాతం కలిగిస్తుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వ ప్రజా విధానాలను ప్రతి ఒక్కరు ఖండించాలని... అఖిల భారత సమ్మెలో ప్రజలందరూ భాగస్వామ్యం కావాలని ఆయన పిలుపునిచ్చారు.

## తగ్గేదే లేదు.. మీనాక్షి నటరాజన్‌కు తేల్చి చెప్పిన కొండా దంపతులు

**వరంగల్ :** వరంగల్ కాంగ్రెస్ పార్టీలో ఏర్పడిన అంతర్గత సంక్షోభంలో కొండా దంపతులు ఏ మాత్రం తగ్గాలని అనుకోవడం లేదు. కొండా దంపతులు కావాలా.. తాము కావాలో తేల్చుకోవాలని ఇతర నేతలు అల్టిమేటం జారీ చేయడంతో చివరికి మీనాక్షి నటరాజన్ రంగంలోకి దిగారు వారిద్దరిని పిలిచి మాట్లాడారు వివరణ తీసుకున్నారు. కొండా దంపతులు కూడా పదహారు పేజీల్లో వరంగల్ జిల్లాలోని ప్రతి నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ నేతలపై, వారు చేస్తున్న వ్యవహారాలపై నివేదిక ఇచ్చారు. తర్వాత మీడియాతో మాట్లాడి తాము తగ్గేది లేదన్న సంకేతాలు ఇచ్చారు. తాను బలహీనవర్గాల ప్రతినిధినని ఎవరికీ భయపడబోనని కొండా మురళి స్పష్టం చేశారు. ఒకరిపై ఎప్పుడూ కామెంట్లు చేయమన్నారు. రేవంత్ రెడ్డి మరో పదేళ్లు సీఎంగా ఉండాలని కోరుకుంటున్నానని.. రాహుల్ గాంధీని ప్రధానిని చేయడమే లక్ష్యమని కొండా మురళి విధేయత చూపారు. మంత్రికి సంబంధం లేకుండా ఆలయ కమిటీలు వేస్తున్నారు. మంత్రికి తెలియకుండా పోస్టింగ్ లు ఇస్తున్నారు. కడియం శ్రీహరి అక్రమ మైనింగ్ చేస్తున్నారని ఆరోపించారు. పని చేసే వాళ్లపై రాళ్లు వేస్తారు. మేం ప్రజలకోసం పని చేస్తున్నామన్నారు. తన కుమార్తె రాజకీయాన్ని కొండా సురేఖ సమర్థించారు. ఎవరి రాజకీయాలు వాళ్లవని తన కుమార్తె పరకాల నుంచి రాజకీయాలు చేయాలనుకుంటున్నారని, అందులో తప్పేముందని ప్రశ్నించారు. కాంగ్రెస్ ను బతికించడమే కొండా మురళి ఉద్దేశం. రాహుల్ ను ప్రధాని చేయడం, రేవంత్ అన్నను పదేళ్లు సీఎంగా ఉండటం నా ఉద్దేశం. లోకల్ బాడీ ఎన్నికల్లో వరంగల్ జిల్లాలో అన్ని కాంగ్రెస్ గెలిచేలా పని చేస్తామన్నారు. కొండా మురళికి ఎమ్మెల్సీ కి అవకాశం ఇచ్చినా ఇవ్వకపోయినా ఎంపీటీసీలు, జెడ్పీటీసీలను గెలిపించే బాధ్యత తీసుకుంటామన్నారు. మీనాక్షి నటరాజన్ దగ్గర కూడా వారు ఏ మాత్రం తగ్గలేదు. ఇతర నేతలపై ఆరోపణలు చేస్తూనే ఉన్నారు. దీంతో ఇతర నేతలు, కాంగ్రెస్ హైకమాండ్ ఏ నిర్ణయం తీసుకుంటుందన్నది ఆసక్తికరంగా మారింది.

## తెలుగుదేశంతోనే అభివృద్ధి సాధ్యం: కెడిసిసి బ్యాంక్ చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి

**సి.బెళగల్ :** తెలుగుదేశం పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని కెడిసిసి బ్యాంక్ చైర్మన్ డి విష్ణువర్ధన్ రెడ్డి అన్నారు. గురువారం సి.బెళగల్ గ్రామపంచాయతీ నందు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు సుపరిపాలన తొలి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన కేడీసీసీ బ్యాంక్ చైర్మన్ కి తెలుగుదేశం నాయకులు ఘన స్వాగతం పలికారు. అనంతరం కార్యకర్తలతో కలిసి ఇంటింటికి వెళ్లి సంవత్సర కాలంలో కూటమి ప్రభుత్వం చేసిన అభివృద్ధి పనులను, సంక్షేమాలను వివరించారు.

## టీబీ క్యాంపెయిన్ సమర్థవంతంగా పూర్తి చేసేందుకు కృషి

**- టీబీ ముక్త్ అభియాన్ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**



**వనపర్తి ప్రతినిధి, జులై 03 (ప్రజా జ్యోతి):** టీబీ ముక్త్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా జిల్లాలో రెండో దశ వంద రోజుల టీబీ క్యాంపెయిన్ సమర్థవంతంగా పూర్తి చేస్తామని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు. గురువారం టీబీ ముక్త్ అభియాన్ కార్యక్రమంపై కేంద్ర ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ అదనపు కార్యదర్శి ఆరాధన పట్నాయక్ అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. దేశంలో టీబీ ని సమూలంగా నిర్మూలించడమే ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం అని అందుకు అనుగుణంగా పనిచేయాలని ఆమె చెప్పారు. వనపర్తి జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి వీసీకి హాజరయ్యారు. కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మొదటి దశ వంద రోజుల టీబీ క్యాంపెయిన్ 100 శాతం పూర్తి చేసి లక్ష్యాలను సాధించామని చెప్పారు. మొదటి దశలో 567 మంది టిబి పేషెంట్లను గుర్తించడమే కాకుండా వారికి చికిత్స అందించడం తో పాటు, న్యూట్రిషన్ కిట్లను కూడా అందజేయడం జరిగిందని వివరించారు. అదే స్ఫూర్తితో రెండో దశలో కూడా టిబి క్యాంపెయిన్ విజయవంతంగా పూర్తి చేస్తామని చెప్పారు. మొదటి దశలో రాష్ట్రస్థాయిలో జిల్లా బెస్ట్ పర్ఫామెన్స్ అవార్డు సాధించడం జరిగిందని చెప్పారు. వీసీలో వైద్యశాఖ ప్రోగ్రాం అధికారి డాక్టర్ సాయినాథ్ రెడ్డి పాల్గొన్నారు.

## పిఎస్ సంగాయి పల్లి తండాలో మండల విద్యాధికారిచే విద్యార్థులకు బెంచెస్ స్కూల్ బ్యాగ్స్ బ్యాడ్జెస్ బెల్ట్స్ పంపిణీ కార్యక్రమం



**మహబూబ్ నగర్ బ్యూరో( ప్రజా జ్యోతి) జూన్ 3:** పిఎస్ సంగాయిపల్లి తండాలో పాఠశాల ఉపాధ్యాయిని మేడం తన యస్ యస్ సి బ్యాచ్ బృందం అందించిన 30 వేల రూపాయల చే గురువారం నాడు పాఠశాలలోని విద్యార్థులకు మండల విద్యాధికారి రాజు నాయక్ చేతుల మీదుగా పాఠశాల విద్యార్థులకు కావలసిన కనీస సౌకర్యాలు బెంచెస్ టై బెల్ట్ బ్యాడ్జ్ స్కూల్ బ్యాగ్స్ అందించారు.అనంతరం మండల విద్యాధికారి మాట్లాడుతూ మండలంలోని ప్రతి ఒక్క పాఠశాలలో ఈ విధమైనటువంటి కార్యక్రమాలు సహాయ సహకారాలందించి పాఠశాల అభివృద్ధికి తోడ్పడాలని ఆయన తెలిపారు.పాఠశాల ఉపాధ్యాయురాలైనటువంటి మేడ ను అభినందించి శాలువాతో సన్మానించడం పాఠశాల అభివృద్ధికి పాటుపడుతున్న ప్రధానోపాధ్యాయులు సురేష్ ను అభినందించారు. ఈ కార్యక్రమంలో పీ ఆర్ టి యు టీవీస్ మహమ్మదాబాద్ మండల శాఖ అధ్యక్షులు బీమ్ రెడ్డి గ్రామ పెద్దలు వెంకటయ్య ఉపాధ్యాయులు దస్తయ్య సదానంద్ ఇతర సంఘ నాయకులు ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర భవిష్యత్తు యువతలో దాగుంది





-ఎమ్మెల్యే డాక్టర్.కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి

**నాగర్ కర్నూల్ : జులై 03** ప్రజా జ్యోతి నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని తీగల వెంకటస్వామి కన్వెన్షన్లో ఎమ్మెల్యే కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి అధ్యక్షతన గురువారం జిల్లా యువజన కాంగ్రెస్ విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కూచుకుళ్ళ దామోదర్ రెడ్డి,రాష్ట్రయువజన కాంగ్రెస్ అధ్యక్షుడు జక్కిడి శివ చరణ్ రెడ్డి,యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ.వినోద్ నియోజకవర్గ,మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా.కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి గారు మాట్లాడుతూ మన రాష్ట్ర భవిష్యత్తు యువతలోనే దాగుందని యూత్ కాంగ్రెస్ బలమైన మద్దతుగా నిలుస్తోంద ని,ప్రజల సమస్యలపై పోరాడే ధైర్యం,సమాజానికి సేవ చేయాలనే తపన యూత్ కాంగ్రెస్లో ఉన్న ప్రతి కార్యకర్తలో ఉందన్నారు.మండల,నియోజకవర్గ స్థాయిలో యువతకు నాయకత్వం వచ్చేలా అవకాశాలు కల్పిస్తున్నామని యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వినోద్,యువతకృషి ప్రశంసనీయ మని పార్టీ భావజాలాన్ని ముందుకు తీసుకెళ్లే యువతను ప్రోత్సహించడంలో అన్ని విధాలా సహకరిస్తానన్నారు.కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రమణ రావు గారు,గ్రంథాలయ చైర్మన్ రాజేందర్,మండల మాజీ ప్రెసిడెంట్ కోటయ్య,అసెంబ్లీ అధ్యక్షులు తిరుపతి గౌడ్, మాజీ ఎంపీపీ ప్రతాప్ గౌడ్,మాజీ కౌన్సిలర్ లు, కొడిదల రాము,యూత్ కాంగ్రెస్ నాయకులు మరియు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.గాన

# ఆవాజ్ జిల్లా నూతన కమిటీ ఎన్నిక

? ముఖ్య అతిథి ఆవాజ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు జబ్బార్

ఆవాజ్ నారాయణపేట జిల్లా నూతన కమిటీని ప్రకటించారు. జిల్లా అధ్యక్షులుగా సోఫీ హైమద్, జిల్లా ప్రధాన కార్యదర్శిగా మౌలాలి, కోశాధికారిగా సద్దాం, ఉపాధ్యక్షులుగా ఫయాజ్, హసన్ కమిటీ సభ్యులుగా యాసిన్, మతిన్, ఖలీమ్, చంద్, హుసేన్, సద్దాం లను ప్రకటించారు . నారాయణపేట జిల్లాలోని సీఐటీయూ కార్యాలయంలో గురువారం ఆవాజ్ నారాయణపేట జిల్లా విస్తృత స్థాయి సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఆవాజ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు జబ్బార్ పాల్గొని మాట్లాడారు. మైనార్టీ ల పేదరికం, నిరక్షరాస్యత, నిరుద్యోగం, వెనుకబాటు తనం వంటి హక్కుల సాధన కోసం రాష్ట్ర వ్యాప్తంగా విశాల ప్రాతి పదికన పనిచేస్తున్న ఏకైక సంఘం ఆవాజ్ అన్నారు . ఆవాజ్ తృతీయ రాష్ట్ర మహాసభలు ఈనెల జులై 13,14 తేదీలలో గద్వాల పట్టణంలో నిర్వ హిస్తున్నామని తెలిపారు. ఈ మహాసభలకి అఖిలభారత నాయకత్వం ముఖ్య అతిథులుగా హాజరవుతారన్నారు. 33 జిల్లాల నుంచి 500




మంది ప్రతినిధులు పాల్గొం టారు. కావున ఈ మహాసభలకు ఆర్థికంగా, హర్దికంగా సహకరించి జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షులు వెంకట్రామిరెడ్డి, రైతు సంఘం జిల్లా కార్యదర్శి అంజిలయగౌడ్, డివైఎఫ్ఐ రాష్ట్ర నాయకులు మొహ్మద్ అలీ తదితరులు పాల్గొన్నారు.

# వర్షాకాలంలో రైతులు విద్యుత్ స్తంభాలను ముట్టుకో రాదు

ప్రమాదాలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

జిల్లా ఎస్పీ డి. జానకి




**మహబూబ్ నగర్ బ్యూరో( ప్రజా జ్యోతి) జూన్ 3:** వర్షాకాలం ప్రస్తుత పరిస్థితుల్లో రైతులు తమ వ్యవసాయ పనుల్లో విద్యుత్ను ఉపయోగించేటప్పుడు పూర్తి జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ డి.జానకి గురువారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు.అనంతరం ఆమె మాట్లాడుతూ వర్షాలు పడే సమయంలో విద్యుత్ తీగలు విద్యుత్ స్తంభాలను ట్రాన్స్ఫార్మర్లు చుట్టూ నీరు నిలిచే అవకాశం ఉండడంతో ప్రమాదం పొంచి ఉంటుందని అన్నారు.గతంలో విద్యుత్ షాక్ కారణంగా రైతులు ప్రాణాలు కోల్పోయిన దురదృష్టకర సంఘటనలు సంభవించాయి. అలాంటి ప్రమాదాలను నివారించేందుకు రైతులు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలి.ఎలాంటి విద్యుత్ సంబంధిత సమస్యలు ఉంటే రైతులు తమ సొంతంగా పరిష్కరించేందుకు ప్రయత్నించకుండా తక్షణమే విద్యుత్ శాఖ అధికారులను సంప్రదించాలి లేదా టోల్ ఫ్రీ నంబర్ 1912 కు కాల్ చేసి అధికారుల సహాయం తీసుకోవాలని ఆమె తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో 100 కు డయల్ చేసి పోలీసు సహాయం పొందవచ్చునని అన్నారు. రైతుల ప్రాణాలు అపురూపమైనవని రైతుల పట్ల పోలీస్ లు ప్రత్యేక చొరవ చూపాలని ఆమె తెలిపారు.

## ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం



కల్వకుర్తి మున్సిపాలిటీ మండలం పరిసరాల గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

తెలంగాణ టాస్క్ సిఓఓ ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి

**కల్వకుర్తి,జులై 3 (ప్రజా జ్యోతి):** ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ టాస్క్ సి ఓ ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి అన్నారు. ఐక్యత ఫౌండేషన్ శంకర నేత్రాలయ చెన్నై వారు కల్వకుర్తి పట్టణ కేంద్రంలోని సి కె ఆర్ ఫంక్షన్ హాల్ నిర్వహించడం జరుగుతుందని జులై 05వ తేదీ శనివారం నుండి 13వ తేదీ ఆదివారం వరకు.ప్రతి రోజు ఉదయం 09:00 గం.ల నుండి మధ్యాహ్నం 01:00 గం.ల కంటి పరీక్షలు చేయించుకోవాలని,ఉచిత కంటి పరీక్షలతో పాటు,కంటి శుక్లాలకు ఉచితంగా ఆపరేషన్ చేయడం జరుగుతుందని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని టాస్క్ సిఓఓ ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి కోరారు.

## అక్రమంగా ఇసుక తరలిస్తున్న టిప్పర్, ట్రాక్టర్ పట్టివేత



: కోస్గి ఎస్సై బాలరాజు

**నారాయణపేట జిల్లా ప్రతినిది ప్రజాజ్యోతి** జులై03: నారాయణపేట జిల్లా కోస్గి పోలీస్ స్టేషన్ పరిధిలో అర్ధరాత్రి అక్రమంగా ఇసుక తరలిస్తుంటే టాస్క్ ఫోర్స్ కోస్గి పోలీసులు సంయుక్తంగా దాడులు నిర్వహించి ఒక ట్రిప్పర్ ఒక ట్రాక్టర్ ను కోస్గి శివారులో పట్టుకొని పోలీస్ స్టేషన్కు తరలించి టిప్పర్ యజమాని రామకృష్ణారెడ్డి తండ్రి వెంకట్ రెడ్డి మద్దూర్,ట్రాక్టర్ యజమాని, డ్రైవర్ గోల్లా కృష్ణయ్య తండ్రి రాములు, గుండుమల్ కు చెందిన వ్యక్తులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై బాలరాజు తెలిపారు.

## ప్రభుత్వ స్థలాలు పరిశీలించిన కలెక్టర్



**మహబూబ్ నగర్ జూలై 3 ( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి )** మహబూబ్ నగర్ అర్బన్ మండలం పరిధిలోని వీరన్నపేటలో గురువారం జిల్లా కలెక్టర్ విజయేందిరా బోయి ప్రభుత్వ స్థలాలను పరిశీలించారు. నవోదయ పాఠశాల ఏర్పాటు, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలు ఏర్పాటు కొరకు స్థల సేకరణకు ప్రభుత్వ భూములు పరిశీలన చేయడం జరిగింది. అనంతరం వీరన్నపేట్ లో డబల్ బెడ్ రూమ్ ఇండ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఇండ్లలో ఉన్న లబ్ధిదారులను కలెక్టర్ పలు వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఇల్లు ఎవరి పేరు మీద వచ్చింది ఇంట్లో ఎవరున్నారు తదితర వివరాలను ఇండ్లను పరిశీలించారు. అదేవిధంగా కొన్ని డోర్ లాక్ ఉన్న డబల్ బెడ్ రూమ్ ఇండ్ల ను పరిశీలించారు. వెదిర, జడ్చర్ల మధ్య బోయిన పల్లి శివారు లో ఐ ఐ ఐ టీ కొరకు స్థల పరిశీలన చేశారు. కలెక్టర్ వెంట ఆర్డిఓ నవీన్ కుమార్, మహబూబ్ నగర్ అర్బన్ తహశీల్దార్ ఘన్సీ రాం, తదితరులు ఉన్నారు.

# బాలల హక్కులు పరిరక్షించేందుకు నిబద్ధతతో కృషి చేయాలి

**- రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్మన్ కొత్తకోట సీతా దయాకర్ రెడ్డి**



**వనపర్తి ప్రతినిధి, జులై 03 (ప్రజా జ్యోతి):** బాలల హక్కులు పరిరక్షించేందుకు లైన్ డిపార్ట్మెంట్ అధికారులు నిబద్ధతతో కృషి చేయాలని రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్మన్ కొత్తకోట సీతా దయాకర్ రెడ్డి సూచించారు. గురువారం రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు కంచర్ల వందన గౌడ్, మరిపల్లి చందన, బి. అపర్ణ, గోగుల సరిత, ప్రేమలత అగర్వాల్, బి. వచన్ కుమార్ సభ్యులతో కలిసి వనపర్తి జిల్లాలో పర్యటించి బాలల హక్కుల పరిరక్షణ విధివిధానాలను పరిశీలించారు. శ్రీరంగాపూర్ గ్రామంలో అంగన్వాడి కేంద్రాన్ని, వనపర్తి పట్టణంలో బాల సంరక్షణ కేంద్రాన్ని, బాలికల ఉన్నత పాఠశాలను కమిషన్ సభ్యులు తనిఖీ చేశారు. అనంతరం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ తో కలిసి లైన్ డిపార్ట్మెంట్ అధికారులతో బాలల హక్కుల పరిరక్షణపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పుట్టినప్పటి నుండి ఆరు సంవత్సరాల వయస్సు వరకు పిల్లలకు పౌష్టికాహారం అందించి ఎలాంటి ఆరోగ్య సమస్యలు లేకుండా చూసుకోవాల్సిన బాధ్యత స్త్రీ శిశు సంక్షేమ శాఖ, వైద్య ఆరోగ్య శాఖ పై ఉందన్నారు. పిల్లలకు ఆరోగ్య లోపాలు ఉంటే ముందుగానే గుర్తించి ఎన్ ఆర్.సి కేంద్రంలో వైద్య పరీక్షలు చేయించి సరైన పౌష్టికాహారం, వైద్యం అందించి ఆరోగ్యవంతులుగా చేయాలన్నారు. అదేవిధంగా పిల్లలు ఏదైనా వైకల్యంతో ఉంటే ముందుగానే డి.ఎస్.టి పరీక్షలు నిర్వహించి ఫిజియో థెరపీ, స్పీచ్ థెరపీ వంటి వైద్యం చేయించి ఆరు సంవత్సరాల లోపే వైకల్యాన్ని సరిదిద్దే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. అంగన్వాడిలలో ఇచ్చే బాలామృతం పై ప్రజలకు సరైన అవగాహన లేక పిల్లలకు తినపించకుండా పశు వులకు వేయడం వంటివి జరుగుతుంటాయని, అసలు బాలామృతం అనేది ఎదిగే పిల్లలకు నిజంగా అమృతం లాంటిదని, చాలా పౌష్టిక విలువలతో కూడుకున్నదని దీనిపై గ్రామ స్థాయిలో తల్లిదండ్రులకు అవగాహన కల్పించి పిల్లలకు ఖచ్చితంగా తినిపించే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లాలో నమోదు అయిన పోక్సో కేసులు, బాల్య వివాహాల కేసులు, బాల కార్మికుల కేసుల వివరాలు సంబంధిత శాఖల నుండి అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో జిల్లా కలెక్టర్ తో పాటు జిల్లా పోలీస్ శాఖ బాలల హక్కుల పరిరక్షణ, వారి ఆరోగ్యం పై చాలా మంచి కార్యక్రమాలు చేపడుతున్నారని అభినందించారు. భవిష్యత్తులో సైతం మరింత పకడ్బందీగా పని చేసి పిల్లల ఆరోగ్యం తో పాటు విద్యా, బాల్య వివాహాల నిర్మూలన, బాల కార్మికుల నిర్మూలన, అత్యాచారాలు జరుగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని జిల్లా యంత్రాంగాన్ని సూచించారు. అవసరమైన చోట అంగన్వాడి స్వంత భవనాలు నిర్మించేందుకు చర్యలు తీసుకోవాలని, అదేవిదంగా అంగన్వాడి కేంద్రాల్లో పిల్లల సంఖ్య పెంచే విధంగా చర్యలు తీసుకోవాలని చెప్పారు. ఆపరేషన్ ముష్కాన్, ఆపరేషన్ స్మైల్ సమన్వయంతో నిర్వహించడమే కాకుండా యజమానుల పై జరిమానాలు విధించాలని సూచించారు. బాల్య వివాహాలు జరిగితే బాధ్యులందరిపై కేసులు చేయడమే కాకుండా పెళ్ళి ఆలోచనలు చేస్తున్నప్పుడే ముందుగానే పసిగట్టి అవగాహన కల్పించి బాల్య వివాహాలు నిరోధించాల్సిన బాధ్యత పంచాయతీ సెక్రెటరీ తీసుకోవాలని సూచించారు. చాలా ప్రైవేట్ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా క్రీడా ప్రాంగణం ఉండదని, కనీస మౌలిక వసతులు లేకుండా జిల్లాలో నిబంధనలకు విరుద్ధంగా పనిచేస్తున్న ప్రైవేట్ పాఠశాలల పై చర్యలు తీసుకోవాలని జిల్లా విద్యా శాఖ అధికారిని ఆదేశించారు. ప్రైవేట్ పాఠశాలను తనిఖీ చేసి తీసుకున్న చర్యల పై నివేదిక పంపించాలని సూచించారు. ఈ సమావేశంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ జిల్లాలో వయస్సుకు తగ్గ బరువు ఎత్తు లేని పిల్లలను ఎన్.ఆర్. సి కేంద్రానికి అంగన్వాడి కార్యకర్తలు 102 వాహనం ద్వారా తీసుకువచ్చి వారం రోజులు ఉంచి వైద్యం, పౌష్టికాహారం అందించి ఆరోగ్యవంతులను చేసే కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. బాల్య వివాహాలు అరికట్టేందుకు 10వ తరగతి ఉత్తీర్ణత పొందిన ప్రతి అమ్మాయిని జూనియర్ కళాశాలలో చేర్పించే బాధ్యతను ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుల పై పెట్టడం జరిగిందన్నారు. ప్రతి గ్రామంలో వి.సి. పి.సి కమిటీలు ఏర్పాటు చేసి ప్రతి నెల మొదటి సోమవారం గ్రామంలో కమిటీ సమావేశమై బాల్య వివాహాల పై అవగాహన, తగిన చర్యలు తీసుకునే కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు కమిషన్ కు వివరించారు. అనాథ పిల్లలకు మెరుగైన విద్యనందించడమే కాకుండా వారికి ఆరోగ్య శ్రీ కార్డులు జారీ చేసేందుకు ప్రతిపాదనలు పంపినట్లు తెలిపారు. జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ మాట్లాడుతూ జిల్లాలో బాల్య వివాహాలు జరిగితే ఖచ్చితంగా కేసు బుక్ చేసి చార్జి షీట్ నమోదు చేయడం జరుగుతుందన్నారు. అదేవిధంగా పోక్సో కేసులో చార్జి షీట్ నమోదు చేయడమే కాకుండా బాధితులకు సకాలంలో పరిహారం ఇప్పించడం, వారికి సపోర్ట్ పర్సన్ ను నియమించి తగిన ధైర్యం, సహాయ సహకారాలు అందించే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలియజేశారు. జిల్లాలో బాలల హక్కుల పరిరక్షణ కై చేపడుతున్న చర్యలు సంతృప్తికరంగా ఉన్నాయని కమిషన్ సభ్యులు కొనియాడారు. అనంతరం జిల్లాలో ఉత్తమ మార్కులు పొందిన అనాథ పిల్లలకు మెమెంటో, ప్రశంసా పత్రాలు అందజేశారు. అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ యాదయ్య, జిల్లా సంక్షేమ అధికారి సుధారాణి, డి.సి.పి.ఓ రాంబాబు, కమిషన్ సభ్యులు కంచర్ల వందన గౌడ్, మరిపల్లి చందన, బి. అపర్ణ, గోగుల సరిత, ప్రేమలత అగర్వాల్, బి. వచన్ కుమార్, జిల్లా అధికారులు, పోలీస్ అధికారులు, జిల్లా సంక్షేమ శాఖ సిబ్బంది, స్వచ్ఛంద సంస్థ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# నారాయణపేట గురుకుల పాఠశాలలో జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ



నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి జూలై03:నారాయణపేట జిల్లా కేంద్రంలోని ఎర్రగుట్ట వద్ద గల సాంఘిక సంక్షేమ శాఖ గురుకుల బాలికల పాఠశాల,కళాశాల ను గురువారం రాత్రి జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాల, కళాశాలలో ఎంతమంది విద్యార్థినిలు ఉన్నారు ?.. వారికి సరిపడా బెడ్స్( మంచాలు), మరుగుదొడ్లు, స్నానపు గదులు ఉన్నాయా? లేదా ? అని ప్రిన్సిపల్ ను అడిగారు. విద్యార్థినిలు నిద్రించే గదుల్లోకి వెళ్ళి బెడ్స్ ను పరిశీలించారు. పాఠశాలలో ఇతర మౌలిక వసతి, సదుపాయాల గురించి అడిగి తెలుసుకున్నారు.విద్యార్థినులతో మాట్లాడి మోను ప్రకారం అల్పాహారం, భోజనం అందిస్తున్నారా లేదా అని తెలుసుకున్నారు.

## సమగ్ర ఆరోగ్య శిబిరం విజయవంతం

**-వైద్యాధికారి డాక్టర్ టి.ప్రసన్న**



**నాగర్ కర్నూల్ : 03 జులై ప్రజా జ్యోతి** బిజినపల్లి మండలం పరిధిలోని లట్టుపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ద్వారా గురువారం మంగనూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో లట్టుపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ టి.ప్రసన్న సమగ్ర వ్యాధి నిర్ధారణ పరీక్షల శిబిరాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్కరు తమ ఆరోగ్య స్థితిని సమగ్ర వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేసుకోవాలనే ఉద్దేశంతో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో నేటినుండి శిబిరాలను నిర్వహిస్తున్నామని అన్నారు.నేటి ఆరోగ్య శిబిరంలో 142 మందికి 7 రకాల పరీక్షలు రక్తపోటు మధుమేహం, టీబి, హిమోగ్లోబిన్, హెచ్ఐవి, సిఫిలిస్, హెపటైటిస్-బి హెపటైటిస్-సి వ్యాధి నిర్ధారణ రక్త పరీక్షలు నిర్వహించారు. అనంతరం దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులకు మందులు పంపిణీ చిరు వ్యాధిగ్రస్తులకు ఆరోగ్య అవగాహన మందులు తెలుస్తుందని, కావున ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలనీ గ్రామ ప్రజలను కోరారు.కార్యక్రమంలో నాగర్ కర్నూల్ జిల్లాదిశా మేనేజర్ రమేష్ రాజ్ కుమార్, ల్యాబ్ టెక్నీషియన్ చంద్రశేఖర్, ఆరోగ్య కార్యకర్తలు అబ్దుల్ సలీం, పి.జ్యోతి, ఆశా కార్యకర్తలు, శారద, కృష్ణవేణి, బాలమణి, అనిత, నాగమ్మ గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఈడి ఎస్సీ కార్పొరేషన్ గా బాధ్యతలు స్వీకరించిన ఏ.నిషిత



**గద్వాల జూలై 03(ప్రజాజ్యోతి ప్రతినిధి):**జోగులాంబ గద్వాల జిల్లా నూతన ఈడి ఎస్సీ కార్పొరేషన్ గా ఏ.నిషిత గురువారం బాధ్యతలను స్వీకరించారు. ఇంతకు క్రితము ఈడి గా ఉన్న రమేష్ బాబు బదిలీ అయిన సందర్భంగా,ఆయన స్థానంలో బదిలీపై జిల్లాకు వచ్చినట్లు తెలిపారు. ఇంతకు క్రితం వనపర్తి జిల్లా డిటిడిఓ గా పనిచేస్తూ జిల్లాకు బదిలీ అయినట్టు ఆమె తెలిపారు.ఈ సందర్భంగా ఆమె జిల్లా కలెక్టర్ ను మర్యాద పూర్వకంగా కలుసుకోవడం జరిగినది.

## బహిరంగ సభను విజయవంతం చేయండి

**:మద్దూర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నర్సిములు**



**నారాయణపేట జిల్లా ప్రతినిది ప్రజాజ్యోతి జులై03:**హైదరాబాద్ పట్టణ కేంద్రంలో నేడు జరగబోయే కాంగ్రెస్ పార్టీ బహిరంగ సభను విజయవంతం చేయాలని మద్దూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నర్సిములు ఒక ప్రకటన తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎల్బీ స్టేడియం బహిరంగ సభకు ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే ముఖ్య అతిథులుగా మాజీ జెడ్పిటిసిలు ,మాజీ ఎంపీటీసీలు ,మాజీ సర్పంచులు ,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మరియు కార్యకర్తలు తదితరులు భారీ ఎత్తున పాల్గొని బహిరంగ సభను విజయవంతం చేయాలని అన్నారు.